THE తెలంగాణ మిర్రర్
ఈవినింగ్ ఎడిషన్
శుక్రవారం, 27-02-2026



# అణిచివేత నుంచి అధికారంలోకి..



- డిప్యూటీ స'ర్పంచ్'ల ఫోరం జిల్లా అధ్యక్షుడు
- రాజ్ కుమార్ మనోగతం పై "ది తెలంగాణ మిర్రర్ ప్రత్యేక కథనం"

(హుస్నాబాద్ రూరల్) పోతారం(ఎస్):

తెలంగాణ ఉద్యమ సమయంలో రాష్ట్ర సాధనోద్యమానికి ఆకర్షితుడైన ఓ యువకుడు ఆ నాటి నుంచి బడుగు బలహీన వర్గాల పేద ప్రజల పక్షాన నిలిచి సేవ చేస్తూ ఆ గ్రామంలో జరిగే అవినీతిపై తిరుగు బావుటా ఎగురవేసి.. ప్రజా మద్దతు కూడగట్టుకొని అణిచివేత నుంచి అధికారం చేబూనిన నవ యువకునిపై ప్రత్యేక కథనం అందిస్తున్న' '(ది తెలంగాణ మిర్రర్)".. 1985లో జన్మించిన హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్) కు చెందిన బొమ్మగాని రాజ్ కుమార్ యువజన లీడర్ చిన్నప్పటి నుంచి ఎక్కడ సమస్య ఉత్పన్నమైతే అక్కడ నిలిచి పోరు సలపడం ఆయన నైజం.ఉపాధి కోసం ఊరు వదిలి విదేశాలకు వెళ్లి తిరిగొచ్చిన రాజ్ కుమార్ వృత్తి వ్యవసాయం చేస్తూ తన నాయకత్వపు లక్షణాలతో గ్రామ ప్రజలకు 'చేరు'వయ్యాడు.ప్రజల తలలో నాలుకలా ఉంటూ అవినీతిని ప్రశ్నిస్తున్న రాజ్ కుమార్ ను అణిచివేసేందుకు పన్నిన కుయుక్తులెన్నో ఉన్నాయి...కుట్రలూ ఉన్నాయని చెబుతున్నారు. వాటిని ఛేదిస్తూ లెక్క చేయకుండా ఇంకా 'కసి' తో ముందుకు సాగుతూ ప్రజల పక్షాన నిలిచి మద్దతు కూడగట్టుకున్నాడు. ఈ క్రమంలో మొన్న జరిగిన పంచాయితీ ఎన్నికల్లో సర్పంచ్ గా బరిలో నిలిచేందుకు సిద్ధమైనా... రిజర్వేషన్ అనుకూలించక 'డిప్యూటీ సర్పంచ్' లక్ష్యంగా స్వంత వార్డ్ నుంచి బరిలో నిలిచి మంచి మెజారిటీతో వార్డ్ సభ్యునిగా గెలిచి సత్తా చాటారు రాజ్ కుమార్.

పోతారం(ఎస్) లో మొత్తం 10 వార్డ్ స్థానాలకు 9 స్థానాలు అనుకూల ప్యానల్ కు వార్ వన్ సైడ్ గా ప్రజలు గెలిపించారు. అవినీతిని అక్రమాలను సహించని రాజ్ కుమార్ రాజకీయ గొంతు నొక్కాలని ఓటమి పాలు చేయాలని కొందరు ప్రయత్నించినా... గెలిపించి వాళ్ళ నోళ్లు మూయించారు ఆ వార్డ్ ప్రజలు. ఒళ్ళంతా ముళ్లున్నా వికసించిన గులాబీ లా అన్నిటినీ ఛేదించిన రాజ్ కుమార్‌కు గ్రామ ప్రజలు, తోటి వార్డ్ సభ్యులు, సర్పంచ్ మద్దతుతో 'డిప్యూటీ సర్పంచ్'గా పదవిని కట్టబెట్టారు.



### సర్పంచ్ తో కల్సి పోతారం (ఎస్) ను అభివృద్ధిలో ఆదర్శంగా నిలబెడతా : ఉపసర్పంచ్ రాజ్ కుమార్

యువ నేతగా ఉపసర్పంచ్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన బొమ్మగాని రాజ్ కుమార్...గ్రామ సర్పంచ్ పాలకవర్గంతో కల్సి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ద్వారా ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతామని ఉపసర్పంచ్ రాజ్ కుమార్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు,వివిధ కుల సంఘాలకు కమ్యూనిటీ భవనాలు మంజూరి చేయించేందుకు కృషి చేస్తానన్నారు.నిరుద్యోగ యువతకు ఉపాధి ప్రయివేటు ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉన్న ఉద్యోగ అవకాశాలను గ్రామంలోని యువతకు ఆపాదించి సన్మార్గాన నడిపించే దిశగా పావులు కదుపుతున్నారు.

### కబ్జాకు గురైన భూమిని తిరిగి లబ్దిదారుల చేతుల్లోకి వచ్చేలా ప్రయత్నం - పోరాటం

ఈ గ్రామంలో ఎస్సీ బీసీ సామాజిక వర్గాల పేదవారికి 1985 లో ప్రభుత్వము భూమి ఇవ్వగా ఆ భూమి ప్రస్తుతం కబ్జాకు గురైందని ఆ భూమిని తిరిగి పూర్వ లబ్ది దారులకు చెందేలా పోరాడుతామని రాజ్ కుమార్ స్పష్టం చేశారు.ఇందుకోసం ప్రణాళిక బద్దంగా ముందుకు సాగుతామని చెప్పారు.

### గాంధీనగర్ టూ పోతారం (ఎస్)కు బీటీ రోడ్డు

హుస్నాబాద్ మండలంలోని గాంధీనగర్ నుంచి పోతారం (ఎస్) గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణం కావాల్సి ఉందన్నారు. అయితే ఈ బీటీ రోడ్డు నిర్మాణంతో 20 గ్రామాలకు మంచి రవాణా సౌకర్యంతో పాటు డిస్టన్స్ కూడా తగ్గుతోందిని పైగా ట్రాఫిక్ నియంత్రణ కూడా అవుతోందని చెప్పారు. ఈ మేరకు స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ ద్వారా రూ.2కోట్లతో ప్రతిపాదనలు పంపామని రాజ్ కుమార్ వివరించారు.

### ఉమ్మాపూర్ - పోతారం(ఎస్) శివారులో 15ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించాలి

విలేజీ పార్క్,ఆటస్థలం,గ్రంథాలయం, ఇతర భవనాలు నిర్మాణం





చేసేందుకు ప్రభుత్వం ద్వారా 15 ఎకరాల భూమిని ఉమ్మాపూర్ - పోతారం(ఎస్) కు ఆనుకొని ఉన్న భూమిని కేటాయించాలని ఉపసర్పంచ్ రాజ్ కుమార్ స్థానిక రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరుతున్నారు.

### గ్రామ నక్ష బాటల భూములు...

తమ గ్రామ నక్ష ప్రకారం ప్రస్తుతం బాటలు లేవని... ఆ బాటల భూమి కూడా అన్యాక్రాంతమైందని రాజ్ కుమార తెలిపారు. సదరు భూముని నక్షప్రకారం రెవెన్యూ అధికారులతో సర్పంచ్ తో కల్సి రి సర్వే చేయించి సరిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని రాజ్ కుమార్ స్పష్టం చేశారు.

### ప్రధాన రహదారిలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం

మెయిన్ రోడ్డులో జిపి పరిధి లో ని భూమిని గుర్తించి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేయించే దిశగా అడుగులు వేస్తున్నారు ఉప సర్పంచ్ రాజ్ కుమార్. నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, కల్పించాలని, అవినీతిని అక్రమాలను వెలికితీయాలని.. ప్రభుత్వ భూములు పరిరక్షించాలని,గ్రామ నక్ష ప్రకారం దారులను సరిచేయాలని .... ఇలా గొప్ప ఆలోచనతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అన్ని విధాలా అబ్బివృద్ధి చేయాలంటే గ్రామ పంచాయతీలో అధికారికంగా అడుగిడాలన్న లక్ష్యంతో వార్డ్ సభ్యునిగా...ని(గె)లిచి ఆ వెంటనే 'డిప్యూటీ సర్పంచుగా' పదవి చేబట్టారు రాజ్ కుమార్. ఉపసర్పంచుగా ఉన్న అధికారాన్ని సర్పంచ్ తో పాలకవర్గంతో కల్సి పని చేస్తూ పోతారం ఎస్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతామని ఉప సర్పంచ్ బొమ్మగాని



రాజ్ కుమార్ పట్టుదలతో ఉన్నారు.

### ఉప సర్పంచుల ఫోరం సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా రాజ్ కుమార్

అభివృద్ధిని కాంక్షిస్తూ ప్రజాసేవ చేయాలన్న తపనతో ఉన్న రాజ్ కుమార్ ప్రతికూల పరిస్థితులను ఛేదించి వార్డు సభ్యునిగా ఉపసర్పంచ్ గా ఎన్నికై ఆపైగా సిద్దిపేట జిల్లా ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షునిగా నియామకం అయ్యారు. రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులతో జిల్లాలోని గ్రామాల ఉపసర్పంచుల సమస్యల్ని గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించే శక్తి యుక్తులు కలిగిన రాజ్ కుమార్ ఆలోచనలకు అనుకూల వాతావరణం ఏర్పడింది. దీంతో ఇంకా రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవ చేసే అభివృద్ధి చేసే భాగ్యం కలిగిందని రాజ్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు.

కందారపు రమేశాచార్యులు
చీఫ్ ఎడిటర్ - ది తెలంగాణ మిర్రర్(ఫిబ్రవరి 27):



